అక్షరజ్ఞానం అవసరం

కడియం: డ్వాక్రా సంఘాలలోని మహిళలు అక్షర జ్ఞానం కలిగి ఉండాలని ఐటీసీ/ఎంఎస్‌కేవాష్ ఇనిస్టిట్యూట్ కమ్యూనిటీ మొబలైజర్ సీహెచ్ విజయరాజు అన్నారు. కడియంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం ఆకుల నాగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై సమావేశం నిర్వహించారు. విజయరాజు మాట్లాడుతూ డిజిటల్ అక్షరాస్యత, బీమా, పింఛన్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

- కిటకిటలాడిన ఆలయాలు
- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు



ఆనం కళాకేంద్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రౌతు సూర్యప్రకాశరావు



గోవింద క్షేత్రంలో స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



దుళ్లలో ఉత్తర ద్వార దర్శనం కోసం వేచి చూస్తున్న భక్తులు

సీటీఆర్ఐ: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంకకటేశ్వర ఆనం కళాకేంద్రం ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి తదితరులు పూజలు జరిపారు.

▸▸ లాలాచెరువు గోవిందక్షేత్రంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. దేవీచౌక్ సమీపంలోని మఠంలో వేంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. ఇస్కాన్ ఆలయంలో, గోదావరి గట్టున గల వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు.

కిటకిటలాడిన ఆలయాలు

రాజమహేంద్రవరం రూరల్: నియోజకవర్గంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. బొమ్మూరు వెంకటేశ్వర నగర్‌లోని భూ సమేత వేంకటేశ్వరస్వామికి గొందేశి శ్రీనివాసులురెడ్డి పూజలు జరిపారు. బొమ్మూరు వెంకటగిరికొండపైన ఉన్న పద్మావతీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కామిని ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీకృష్ణపరమాత్మ పర్యవేక్షణలో ఉత్తరద్వార దర్శనం జరిగింది.

పోటెత్తిన భక్తులు

కడియం: మండల కేంద్రమైన కడియంలోని వేంకటేశ్వరస్వామి, జనార్ధన స్వామి, దుళ్లలోని భూసమేత వేంకటేశ్వరస్వామి, రుక్మిణీ సత్యభామా సమేత మదన గోపాలస్వామి, కడియపులంక హరిహర మహా క్షేత్రంలోని వేంకటేశ్వరాలయం, జేగురుపాడు జనార్ధనాలయం, వీరవరంలో కోదండ రామాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



వెంకటేశ్వరనగర్‌లోని ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ఘనంగా సంక్రాంతి సంబరాలు



ధవళేశ్వరంలో విద్యార్థుల సంబరాలు

ధవళేశ్వరం: భోగిమంటలు, రంగవల్లులు, గోదాదేవి, హరిదాసుల వేషధారణలు, బొమ్మలకొలువు, గంగిరెద్దుల హడావుడితో ధవళేశ్వరం డ్రీమ్స్ స్కూల్లో శుక్రవారం సంక్రాంతి శోభ నెలకొంది. పండగ ముందే వచ్చిందా అన్న విధంగా విద్యార్థులు సంబరాలను వైభవోపేతంగా నిర్వహించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు భోగిపండ్లు పోశారు. రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. స్కూల్ కరస్పాండెంట్ అంగర రమేష్, ప్రిన్సిపాళ్లు ఎస్.సంధ్యాకుమారి, జి.విమలారోజి, ఎన్.దీపిక, వేమగిరి డ్రీమ్స్ ఫస్ట్ ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ కె.లలితాదేవి పాల్గొన్నారు.

చీరలు, దుప్పట్ల పంపిణీ

సీటీఆర్ఐ: స్థానిక సంజీవనగర్‌లో శుక్రవారం గెత్సేమనే హోలి ప్రేయర్ మినిస్ట్రీస్ 16 వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జూలి అమ్మ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

కంబాలచెరువు: స్థానిక ఆవరోడ్డులోని ఒక ఇంటిలో అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హుకుంపేట వరలక్ష్మీ కాలనీకి చెందిన డి.సాయి (22) ఆప్పింగ్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఆవరోడ్డుకు చెందిన కిరణ్ అనే వ్యక్తి వద్ద సాయి కీబోర్డు నేర్చుకుంటూ అతడితో కలిసి ఈవెంట్లకు వెళుతుంటాడు. వీరిద్దరూ కలిసి తిరుగుతూ ఒకే ఇంటిలో ఉంటున్నారు. గురువారం రాత్రి ఆవరోడ్డులోని కిరణ్ ఇంటిలో ఉండిపోయిన సాయి మర్నాడు ఉదయం లేచి స్నేహితులకు, ఇంటికి ఫోన్ చేసి సాధారణంగానే మాట్లాడాడు. 10 గంటల సమయంలో కిరణ్ బయటకు వెళ్లాడు. అతను తిరిగి 11.30 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూసేసరికి సాయి ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడు. విషయం తెలిసిన పోలీసులు.. సాయి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నన్నయ వీసీగా శెట్టిబలిజను నియమించాలి

సీటీఆర్ఐ: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ (వీసీ)గా శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతుడిని నియమించాలని శెట్టిబలిజ సేవా సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న వీసీ పోస్టును శెట్టిబలిజకు కేటాయించాలని కోరుతూ సమితి వ్యవస్థాపకుడు సానబోయిన రామారావు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యవర్గ సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని బీసీల్లో శెట్టిబలిజ సామాజికవర్గ జనాభా మూడోవంతు ఉందన్నారు. ఈ సామాజికవర్గం నుంచి నన్నయ వీసీగా చేసేందుకు అర్హత కలిగిన ఉన్నత విద్యావంతులు చాలామంది ఉన్నారన్నారు.

లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన

రాజమహేంద్రవరం రూరల్: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీపీఎన్‌డీటీ) చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లాలో ఆ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం అన్ని శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. దీనిపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయి బృందాల ద్వారా నెలకు 20 తనిఖీలు, ఏడు డెకాయి ఆపరేషన్లు తప్పక చేయాలన్నారు. స్కానింగ్ కేంద్రాలను తనిఖీ బృందాలు సందర్శించాలన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో కల్చరల్ ఫెస్ట్

కంబాలచెరువు: సంక్రాంతి సంబరాలలో భాగంగా స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 8, 9, 10 తేదీలలో కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. దీనిలో భాగంగా చివరి రోజు మహిళా సాధికారత విభాగం తరపున విద్యార్థులకు ముగ్గుల పోటీలు జరిగాయి.

సంహితలో క్యాంపస్ డ్రైవ్

కంబాలచెరువు: తాడితోట జంక్షన్‌లోని సంహిత డిగ్రీ కళాశాలలో అపోలో ఫార్మసీ కంపెనీ శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. ప్రిన్సిపాల్ తోట రామకృష్ణుడు ఆధ్వర్యంలో, అపోలో హెచ్ఆర్ జి.రాజేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. కళాశాల విద్యార్థులు వంద మంది హాజరు కాగా, వారిలో 42 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారిని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ తోట రామకృష్ణుడు అభినందించారు.

విద్యుత్ నియంత్రణ మండలికి పలు వినతులు

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ ఇన్‌చార్జి ఠాకూర్ రామసింగ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని ఎస్ఈ కార్యాలయంలో శుక్రవారం మూడో రోజు వీడియో కాన్ఫరెన్స్ కొనసాగింది. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ప్రత్యక్ష వినియోగదారుల విజ్ఞప్తుల కోసం దీన్ని ఏర్పాటు చేశారని ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.తిలక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మూల్ నివాసీ కర్మచారి కల్యాణ్ మహాసంఘ్ జనరల్ సెక్రటరీ బి.వినీల మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు కొత్తగా మీటర్లు అమర్చవద్దని, గతంలో అమలు పరిచినా వైఫల్యం చెందిందన్నారు. ఎన్విరాన్‌మెంట్ సోషల్ సర్వీస్ సెక్రటరీ వై.వీరభద్రరావు మాట్లాడుతూ కడియం నర్సరీలకు పూర్తి స్థాయి సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాన్నారు. సమావేశంలో విద్యుత్ అధికారులు నక్కపల్లి శామ్యూల్ (ఈఈ, టౌన్ డివిజన్), వీవీ కిశోర్ (ఈఈ టెక్నికల్), దాట్ల శ్రీధర్ వర్మ (ఈఈ రూరల్ డివిజన్), అప్పల నాయుడు (ఏఓ ఫైనాన్స్) పాల్గొన్నారు.

అన్నసమారాధన

రాజమహేంద్రవరం రూరల్: పిడింగొయ్యి పంచాయతీ పరిధి వెంకటగిరిలోని రిమ్మలపూడి సుబ్బరాజు ఇంటి దగ్గర జనకళ్యాణ్ భారతీ ట్రస్టు సహకారంతో శుక్రవారం అన్నసమారాధన నిర్వహించారు. హుకుంపేట, జైహింద్ నగర్, వెంకటగిరి, బాపూజీ నగర్, గంగిరెద్దుల పేటల్లోని పేద వృద్ధులకు ప్రతి శుక్రవారం ఇక్కడ అన్నదానం చేస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు రిమ్మలపూడి శ్రీసూర్య రాజ్‌కుమార్ తెలిపారు.

వ్యాపారానికి చిరునామా రాజమహేంద్రవరం

- ఉభయగోదావరి జిల్లాల నుంచి కొనుగోలుదారుల రాక
- ఆస్పత్రులు, విద్యాసంస్థలకూ ప్రసిద్ధి





రాజమహేంద్రవరం సిటీ: చారిత్రాత్మక రాజమహేంద్రవరం నగరం వర్తక, వ్యాపార, వాణిజ్య రంగంలో ముందంజలో ఉంది. వస్త్ర వ్యాపారానికి ముంబై తర్వాత రాజమహేంద్రవరం ఎంతో ప్రసిద్ధి చెందింది. అలాగే బంగారం, ఇతర వాణిజ్య వ్యాపారాలు జిల్లా కేంద్రంలుమైన రాజమహేంద్రవరంలో ఎంతో అభివృద్ధి సాధించాయి. దేశవ్యాప్తంగా మహానగరాల్లో పేరు పొందిన బంగారు నగల కార్పొరేట్ షాపులు రాజమహేంద్రవరంలో పదుల సంఖ్యలో వెలిశాయి. చందన రమేష్ జ్యూయలర్స్, జోయా లుక్కాస్, జోస్ ఆలుక్కాస్, భీమ గోల్డ్, తనిష్క్, జీఆర్టీ, వైభవ్ జ్యూయలర్స్, లలిత జ్యూయలర్స్, మలబార్ గోల్డ్ తో పాటు వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులను అందించేందుకు పలు కార్పొరేట్ షాపులు మార్కెట్లో వెలిశాయి. వీటితో పాటు వెండి ఆభరణాల కోసం ఏకాది, సామ్రాజ్య సిల్వర్ కింగ్‌డమ్ తదితర షాపులు సిద్ధమవుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాలలో చిరు వర్తకులకు నిత్యావసరాలు, పప్పులు, నూనెలు, పంచదార, మిరప తదితర వస్తువులను హోల్ సేల్‌గా అందించేందుకు వేంకటేశ్వర జనరల్ మార్కెట్ రెడీగా ఉంది. నిత్యం కోట్లాది రూపాయల వ్యాపారాలు జరుగుతున్నాయి.

ఆధునిక వైద్య సదుపాయాలు

రాజమహేంద్రవరంలో పలు కార్పొరేట్ ఆసుపత్రులు 24 గంటలు సేవలు అందిస్తున్నాయి. అకీరా కంటి ఆసుపత్రి, జీఎస్ఆర్ న్యూరో, బొల్లినేని (కిమ్స్) హాస్పిటల్, రాజు న్యూరో, ఆదిత్య, డెల్టా, మాగ్న హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.

వస్త్ర వ్యాపారానికి మేటి

మహాత్మా గాంధీ హోల్ సేల్ క్లాత్ మార్కెట్ వస్త్ర వ్యాపారానికి ముంబై తర్వాత ప్రసిద్ధి చెందింది. నిత్యం వేల మంది కొనుగోలుదారులు ఇక్కడకు విచ్చేస్తారు. ఈ మార్కెట్‌లో హోల్ సేల్‌గా కొనుగోలు చేసి గ్రామాల్లో తిరిగి అమ్మకాలు సాగిస్తారు.

లగ్జరీ కార్ల షోరూమ్‌లు

మారుతున్న వినియోగదారుల ఆలోచనలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాజమహేంద్రవరంలో మోటార్ కార్ల షోరూమ్‌లను ఏర్పాటు చేశారు. కియా, టయోటా, టాటా, మారుతి, మహేంద్ర, రేనాల్ట్, స్కోడా, జీప్ సుజుకి తదితర షోరూమ్‌లు ఉన్నాయి.

ద్విచక్ర వాహనాలు

హీరో, హోండా, సుజుకి, బజాజ్, యమహా, జావా, ఎథ్లీ, రాయల్ ఎన్ ఫీల్డ్ తదితర ద్విచక్ర వాహనాల షోరూమ్‌లు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అలాగే పలు రకాల ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూమ్‌లు వెలిశాయి.

కార్పొరేట్ విద్యాసంస్థలు

తిరుమల ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్, ప్రతిభ విద్యాసంస్థలు, ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్, ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్, చైతన్య విద్యాసంస్థలు, నారాయణ స్కూల్స్, భాష్యం స్కూల్స్, అక్షర శ్రీ స్కూల్స్, శ్రీ గౌతమి స్కూల్స్, శిరిడీ సాయి విద్యా నికేతన్, డాక్టర్ కేకేఆర్ స్కూల్ తదితర విద్యాసంస్థలు నగరంలో ఉన్నాయి. వీటిలో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

పలు రెస్టారెంట్లు

ఆహార ప్రియులకు సరికొత్త రుచులను అందించేందుకు పలు రెస్టారెంట్లు సిద్ధంగా ఉన్నాయి. మెయిన్ రోడ్డు, కోటగుమ్మం సెంటర్, సీతమ్మ సందు, నల్లమందు సందు తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు.

రాజమహేంద్రవరం ఐకాన్స్

నాణ్యతతో కూడిన వెండి వస్తువులను తక్కువ ధరలకు అందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ నూతనంగా పాత సోమాలమ్మ పుంత రోడ్డులో సామ్రాజ్య సిల్వర్ కింగ్ డమ్ పేరుతో వ్యాపార రంగంలోకి అడుగు పెట్టింది. రోటరీ క్లబ్ సభ్యులే ఈ వ్యాపారానికి పెట్టుబడి దారులు. దీని ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని సామాజిక సేవకు ఖర్చు పెడతారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఉత్తమ వెండి వస్తువులు అందిస్తున్నట్టు నిర్వాహకులు తీగల రాజా తెలిపారు.

జీఎస్ఆర్ న్యూరో హాస్పిటల్

పేద వర్గాలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్ 24 గంటలు వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ తెలిపారు. తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డు, ఆదర్శ నగర్, హుకుంపేట రోడ్డులో ఆ హాస్పిటల్ అందుబాటులో ఉంది. మెదడు వ్యాపు, స్ట్రోక్ (పక్షవాతం), ఫిట్స్ (మూర్ఛవ్యాధి), తలనొప్పి (మైగ్రేన్), తిమ్మిర్లు, మంటలు మొదలగు వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచిత శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు కిరణ్ తెలిపారు.

చందన రమేష్ జ్యూయలర్స్

కోటగుమ్మం సెంటర్‌లోని చందన రమేష్ జ్యూయలర్స్‌లో అన్ని రకాల బంగారు, వెండి వస్తువులు అందుబాటులో ఉన్నాయని షోరూమ్ అధినేత చందన నాగేశ్వర్ తెలిపారు. సుదీర్ఘ అనుభవంతో వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా మార్కెట్‌లో వ్యాపారం సాగిస్తున్నామన్నారు. నగరంలో ఎన్ని కార్పొరేట్ వ్యాపార సంస్థలు వచ్చినా, వాటి పోటీని తట్టుకుని కొనుగోలు దారులకు నమ్మకమైన, నాణ్యత కలిగిన బంగారు, వెండి వస్తువులను అందిస్తున్నామన్నారు. పర్వదినాల సమయంలో వెండి వస్తువులపై తరుగు, మజూరీ లేకుండా వస్తువులను అందిస్తున్నామని నాగేశ్వర్ తెలిపారు.

సంతాన సాఫల్యం సులభతరం



జీన్‌టెక్ సంస్థతో సాంకేతిక ఒప్పందాలను కుదుర్చుకుంటున్న లండన్ ఐవీఎఫ్ ప్రతినిధులు

కాకినాడ క్రైం: ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరాల్లో లండన్ ఐవీఎఫ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. 2015లో విశాఖపట్నంలో తొలి బ్రాంచ్ ప్రారంభించినట్లు చెప్పారు. సంతానోత్పత్తి చికిత్సలో విశేష సేవలందిస్తోందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత జెనోమిక్ ఫెర్టిలిటీ అనాలసిస్ టెక్నాలజీని లండన్ ఐవీఎఫ్ అందిపుచ్చుకుందన్నారు. జీనీఫెమినా, జీనీ యాండ్రో అనే అధునాతన సాంకేతిక ప్రక్రియల ద్వారా పురుషులతో పాటు మహిళల్లోనూ వంధ్యత నివారణకు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. జీన్ టెక్, జీఎఫ్ఏ టెక్నాలజీల సాయంతో జీనీఫెమినా, జీనియాండ్రో చికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. యూకేలో శిక్షణ పొందిన వైద్య నిపుణులను ఈ చికిత్సల కోసం వినియోగిస్తున్నామన్నారు. పునరుత్పత్తి వైఫల్యాలను కనుగొనేందుకు చేసిన కృషికి గాను టైమ్స్ గ్రూప్ ద్వారా ఏపీ బెస్ట్ అవార్డును అందుకున్నామని చెప్పారు. జీన్‌టెక్ వ్యవస్థాపకులు, చీఫ్ సైన్స్ అధికారి డాక్టర్ అనురాధా ఉడుముడి పునరుత్పత్తి చికిత్సా విధానాలలో సాంకేతికతను జోడించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

నాణ్యతకు మారుపేరు జేఆర్బీ బంగారు ఆభరణాలు

రాజమహేంద్రవరం సిటీ/ ప్రకాశం నగర్: ఖాతాదారులకు నాణ్యత, నమ్మకంతో కూడిన 916 బీఐఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలను ఆర్డర్లపై సకాలంలో తయారు చేసి అందిస్తున్నామని జెట్టి రాంబాబు (జేఆర్బీ) జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జెట్టి రాంబాబు తెలిపారు. తమకు జ్యూయలరీ వ్యాపార రంగంలో 85 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. మెయిన్ రోడ్డులోని తమ సంస్థ ద్వారా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వచ్చే ఖాతాదారులకు వివిధ రకాల మోడళ్లలో బంగారం, వెండి ఆభరణాలు, జీవిత కాలపు గ్యారంటీ, ఎక్స్ఛేంజ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. తమ అనుభవం, వినియోగదారుల నమ్మకమే వ్యాపార అభివృద్ధికి సోపానాలన్నారు.

సుజుకీ వారి బంపర్ ఆఫర్లు

రాజమహేంద్రవరం : సుజుకీ ఆథరైజ్డ్ డీలర్ కంటిపూడి సుజుకీ సంక్రాంతి సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేకమైన లక్కీ డ్రా అఫర్ల సౌకర్యం కల్పించింది. మొదటి బహుమతిగా మారుతీ సుజుకీ ఫ్రాంక్స్ కారు, రెండో బహుమతిగా అయిదుగురికి సుజుకీ జిక్సర్ ఎస్ఎఫ్ 250 బైక్, మూడో బహుమతిగా 15 మందికి సుజుకీ జిక్సర్ 250 బైక్స్, నాలుగో బహుమతిగా 20 మందికి ఆపిల్ ఐ ఫోన్ (15, 128 జీబీ)ను ప్రకటించారు.

గ్రామీణ ప్రజలకు అత్యాధునిక నేత్ర వైద్య సేవలు

పెదపూడి: అనపర్తి నారాయణరెడ్డి కంటి ఆస్పత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన రోబోటిక్ లేజర్ లాసిక్ శస్త్రచికిత్స అందుబాటులో ఉందని నేత్ర వైద్య నిపుణుడు తేతలి సత్యనారాయణరెడ్డి తెలిపారు. అనపర్తి, పరిసర గ్రామాల ప్రజలకు 50 ఏళ్లుగా కంటి వైద్యం అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆధునిక పరికరాలతో, అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. తేతలి సత్యనారాయణరెడ్డి తనయుడు డాక్టర్ వెంకటరామిరెడ్డి, కోడలు డాక్టర్ సంధ్యారెడ్డి కంటి వైద్యంలో ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని సామాన్యులకు అందుబాటులో తీసుకువస్తున్నారన్నారు.

రైతులకు నమ్మకమైన సేవలు

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక మెయిన్ రోడ్డులోని ఆక్వార్ గ్రూప్ టెక్స్‌మో మోటార్స్ డీలర్ శ్రీనివాస ఎలక్ట్రికల్ ద్వారా రైతులకు నమ్మకమైన సేవలు అందిస్తున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి రాంబాబు తెలిపారు. వ్యాపార రంగంలో తమకు 24 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. మోనోబ్లాక్స్, సబ్ మెర్సిబుల్స్, ఓపెన్ వెల్ సబ్ మెర్సిబుల్స్ నాణ్యత ప్రమాణాలతో అందిస్తున్నామన్నారు. రైతుల నమ్మకమే తమ వ్యాపార అభివృద్ధికి సోపానమన్నారు.